# శిశువులు & పిల్లల కోసం COVID వ్యాక్సిన్‌లు: తరచుగా అడిగిన ప్రశ్నలు

జూన్ 2022

COVID Vaccines for Babies & Children: Frequently Asked Questions

June 2022

**నేను నా చిన్నారికి COVID నిరోధక వ్యాక్సిన్‌ను ఎందుకు వేయించాలి?**

- COVID అనేది చిన్నారులకు ప్రమాదకరమైనది.
    - 2021-22 శీతాకాలంలో ఒమిక్రాన్ మొదటి వేవ్ సమయంలో హాస్పిటల్‌లలో చేరిన చిన్నారుల సంఖ్య బాగా పెరిగింది.
    - మే 28, 2022 నాటికి 5 ఏళ్లలోపు చిన్నారులలో 442 మంది COVID కారణంగా మరణించారు.
- COVID కారణంగా హాస్పిటల్‌లలో చేరడం మరియు మరణాలు సంభవించడం వంటి ప్రమాదావకాశాలు పెద్దవారి కంటే చిన్నారులలో తక్కువగా ఉన్నప్పటికీ, చిన్నారులు COVID బారిన పడే అవకాశం ఇప్పటికీ ఉంది. ప్రపంచవ్యాప్తంగా సోకిన ఈ మహమ్మారి మిలియన్‌ల మంది ప్రాణాలను బలి తీసుకుంది. వయోజన వ్యక్తుల మరణాల సంఖ్య ఊహించలేని స్థాయిలో పెరిగిపోయాయి అనే కారణం చేత, చిన్నారులపై దీని ప్రభావం అంత గణనీయంగా లేదు అని చెప్పలేము. దాదాపు 400 కంటే ఎక్కువ కుటుంబాలు తమ కుటుంబ పెద్దలను అలాగే తమ కుటుంబాలకు స్ఫూర్తిగా నిలిచిన పెద్దవారిని కోల్పోయాయి.
- COVID సోకడం వలన ఎలాంటి చిన్నారులు తీవ్రమైన అనారోగ్యం పాలవుతారనే విషయాన్ని మనం అంచనా వేయలేము – హాస్పిటల్‌లలో చేరిన చిన్నారులలో సగం కంటే ఎక్కువ మందికి ఎలాంటి అంతర్లీన అనారోగ్య సమస్యలు లేవు.
- చిన్నారులకు వ్యాక్సిన్‌లు వేయించడం ద్వారా ఇప్పుడు మనం వారి మరణాలను అరికట్టగలము.
- చిన్నారులకు వ్యాక్సిన్‌లు వేయించడం వలన వారిని ఆరోగ్యకరంగా ఉంచడం మాత్రమే కాకుండా పాఠశాలలోనూ వారి దినచర్యలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేయడంలో సహాయపడుతుంది.

**English: Why should I vaccinate my child against COVID?**

- COVID is a risk for young children.
  - Hospitalizations rose sharply in young children during the first Omicron wave in winter 2021-22.
  - As of May 28, 2022 there have been 442 COVID deaths in children under the age of 5.
- While the risk of hospitalization and death from COVID is much lower in children than adults, children are still at risk from COVID. The global pandemic has taken the lives of millions of adults. Just because the number of adult deaths has been unimaginably high, however, does not mean the impact to children has been insignificant. Over 400 families now have empty high chairs and booster seats at their tables each morning.
- We can't predict which children will have severe illness from a COVID infection – more than half of children who have been hospitalized don't have any underlying medical conditions.
- We can now prevent the death of children by getting them vaccinated.
- Vaccinating children can also help keep them healthy and in school, avoiding further disruption to their routines.

**COVID వ్యాక్సిన్ నా చిన్నారికి సురక్షితమైనదేనా?**

- అవును, COVID-19 వ్యాక్సిన్‌లు 5 ఏళ్లలోపు చిన్నారులకు సురక్షితమైనవి.
- క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా 9,000 కంటే ఎక్కువ మంది శిశువులు అలాగే 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న చిన్నారులతో పాటు 5-11 సంవత్సరాల వయస్సు గల 10 మిలియన్‌ల కంటే ఎక్కువ మంది చిన్నారులకు COVID నిరోధక వ్యాక్సిన్‌లు వేయబడ్డాయి.
- వ్యాక్సిన్ కారణంగా ప్రమాదకరం కాని కొన్ని తేలికపాటి నుండి మితమైన, తాత్కాలిక ప్రతిచర్యలు కలగవచ్చు. 5 ఏళ్లలోపు చిన్నారులకు ఇంజెక్షన్ వేయబడిన ప్రాంతంలో నొప్పి కలగడం మరియు ఎర్రబారడంతో పాటు జ్వరం, తలనొప్పులు, చలి మరియు కండరాల నొప్పి వంటివి కలిగాయి. అంటే మీ చిన్నారిలోని రోగనిరోధక వ్యవస్థ వారిని కాపాడేందుకు పని చేస్తోంది అని ఈ ప్రతిచర్యల అర్థం.
- వ్యాక్సిన్ యొక్క మోతాదు మరియు సమయం ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడడంతో పాటు చిన్న పిల్లలలో సురక్షితంగా మరియు ప్రభావవంతంగా ఉండేలా పరీక్షించబడింది. మోతాదు మీ చిన్నారుల రోగనిరోధక వ్యవస్థ యొక్క పరిపక్వతపై ఆధారపడి ఉంటుందే కానీ మీ పిల్లల పరిమాణంపై కాదు, అందుకే ఇది చిన్నారుల బరువు మీద కాకుండా వయస్సు మీద ఆధారపడి ఉంటుంది.
- వ్యాక్సిన్ కారణంగా ప్రత్యేకించి కౌమారదశలోని అబ్బాయిలలో అత్యంత అరుదుగా కలిగే దుష్ప్రభావాలైన గుండె కండరాల నొప్పి మరియు గుండె వెలుపలి పొర నొప్పి వంటి ప్రమాదావకాశాలు, 5 ఏళ్లలోపు చిన్నారులకు (వయోజనులు మరియు యుక్తవయస్సులోని వారి కంటే తక్కువగా) చాలా తక్కువగా కనిపిస్తాయి. ట్రయల్‌లలో ఎలాంటి కేస్‌లు కనుగొనబడలేదు అలాగే వాస్తవిక ప్రపంచంలో దీని ఉపయోగం కారణంగా కలిగే ఈ అరుదైన దుష్ప్రభావాన్ని గురించి నిపుణులు పర్యవేక్షిస్తున్నారు.

- చాలా మందులు, విటమిన్లు లేదా అనుబంధ పౌష్టికాహారాల కోసం మా వద్ద ఉన్న డేటా కంటే COVID-19 వ్యాక్సిన్‌ల భద్రతకు సంబంధించిన డేటా మా వద్ద ఎక్కువగా ఉంది.
- వ్యాక్సిన్‌లు ఆమోదించబడిన తర్వాత కూడా, ఏవైనా అరుదైన దుష్ప్రభావాలు లేదా భద్రతా సమస్యల కోసం భద్రతా వ్యవస్థలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటాయి.

**English: Is the COVID vaccine safe for my child?**

- Yes, the COVID-19 vaccines are safe for kids under 5.
- The clinical trials included more than 9,000 babies and children under 5, and more than 10 million children ages 5-11 have been vaccinated against COVID.
- The vaccine might cause some mild to moderate, temporary reactions that are not dangerous. Children under 5 experienced pain and redness at the injection site, fever, headaches, chills, and muscle pain. These reactions mean your child's immune system is working to protect them.
- The dosage and timing of the vaccine has been specifically developed and tested to be safe and effective in the youngest kids. The dosage is based on the maturity of your child's immune system, not on the size of your child, which is why it is based on age and not weight.
- The risk of myocarditis and pericarditis, a very rare vaccine side effect that has been seen especially in adolescent males, appears to be very low for children under 5 (lower than for adults and adolescents). There were no cases in the trials, and experts will continue to monitor for this rare side effect in real-world use.
- We have more data on the safety of the COVID-19 vaccines than we will EVER have for most medicines, vitamins, or nutritional supplements.
- Even after vaccines are approved, safety systems are constantly monitoring for any rare side effects or safety concerns.

## నేను నా చిన్నారికి వ్యాక్సిన్‌ను ఎక్కడ పొందగలను?

- 10 మిలియన్ డోస్‌లతో ప్రారంభ సరఫరా మొదటి వారంలో అందుబాటులో ఉంచబడతాయి, రెండవ రౌండ్ డోస్‌లు తర్వాతి వారంలో అందుబాటులో ఉంటాయి.
- తమ చిన్నారులకు సమీపంలో అందుబాటులోఉన్న COVID-19 వ్యాక్సిన్ ఎంపికలను వీక్షించేందుకు తల్లిదండ్రులు vaccines.govని సందర్శించగలరు. చిన్నారులకు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ ప్రదాత లేకున్నా లేదా కొంతమంది ప్రదాతల వద్ద నిల్వ అవసరాల కారణంగా వ్యాక్సిన్‌ను స్టాక్ చేయలేకున్నా పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లు వ్యాక్సిన్‌లను అందుబాటులో కలిగి ఉన్నాయని అన్ని రాష్ట్రాలు నిర్ధారిస్తున్నాయి.

**English: Where can I get the vaccine for my child?**

- An initial supply of 10 million doses will be available the first week with a second round of doses available the following week.
- Parents can visit vaccines.gov to view the nearest available COVID-19 vaccine options for their children. All states are ensuring they have vaccines available at public health departments in case a child does not have a personal health care provider or in the case that some providers are unable to stock the vaccine due to storage requirements.

**నా చిన్నారికి ఇతర వ్యాక్సిన్‌లు వేయించే అదే సమయంలో COVID వ్యాక్సిన్ వేయించవచ్చా?**

- అవును, చిన్నారులకు ఇతర వ్యాక్సిన్‌లను వేయించే అదే సమయంలో COVID వ్యాక్సిన్ వేయించవచ్చు.
- 5 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న శిశువులు మరియు చిన్నారులు తమ పిడియాట్రిషియన్‌ను సందర్శించినప్పుడు వారికి తరచుగా ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ వ్యాక్సిన్‌లు వేయబడతాయి. ఈ విధంగా సిఫార్సు చేయబడిన వ్యాక్సిన్‌లు 14 ప్రాణాంతక వ్యాధుల నుండి – అలాగే ఇప్పుడు COVID-19 నుండి కూడా రక్షణను అందజేస్తాయి.
- మహమ్మారి సమయంలో చాలా కుటుంబాలు తమ చిన్నారులకు మామూలుగా వేయించవలసిన వ్యాక్సిన్‌లను వేయించలేకపోయాయి, కాబట్టి COVID-19 వ్యాక్సిన్‌ని పొందేందుకు మీ చిన్నారుల ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో అపాయింట్‌మెంట్ తీసుకోవడం వలన గతంలో వేయించుకోలేకపోయిన ఏవైనా వ్యాక్సిన్‌లను మళ్లీ పొందే అవకాశం కూడా ఉంటుంది.
- సాధారణ సంరక్షణ వ్యాక్సిన్‌లు యునైటెడ్ స్టేట్స్‌లో సగటున గంటకు 1,913 అనారోగ్యాలను, రోజుకు 2,685 హాస్పిటల్లలో చేరడాన్ని మరియు వారానికి 720 ముందస్తు మరణాలను నివారిస్తాయి. మన చిన్నారులను మరియు కుటుంబ సభ్యులను ఆరోగ్యకరంగా ఉంచేందుకు మా అత్యంత ముఖ్యమైన సాధనాలలో అవి ఒకటి.

**English: Can my child get a COVID vaccine at the same time as other vaccines?**

- Yes, children can get the COVID vaccine at the same time as other vaccines.
- Babies and children under 5 often get more than one vaccine at a time when they visit their pediatrician. These recommended vaccines provide protection against 14 dangerous diseases – and now COVID-19 too.
- Many families missed getting routine vaccines during the pandemic, so making an appointment with your child's healthcare provider to get the COVID-19 vaccine is a good time to get caught up on any missed vaccines, too.
- Routine wellness vaccines prevent an average of 1,913 illnesses per hour, 2,685 hospitalizations per day, and 720 early deaths per week in the United States. They are one of our most important tools for keeping our children and families healthy.

**నా చిన్నారి ఇప్పటికే COVID బారిన పడి ఉన్నప్పటికీ, వారికి COVID వ్యాక్సిన్ వేయించవచ్చా?**

- అవును. మునుపటి ఇన్ఫెక్షన్ వారిని మళ్లీ ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ముఖ్యంగా ఒమిక్రాన్ వంటి కొత్త వైరస్ వేరియంట్‌ల నుండి కాపాడలేదు.
- చిన్నారులు వ్యాక్సిన్‌లు పొందడం వలన వారికి ఇన్‌ఫెక్షన్‌తో వచ్చే ప్రమాదం బారిన పడకుండా రోగనిరోధక వ్యవస్థకు కొత్త శక్తిని అందజేస్తుంది.
- మీ చిన్నారి COVID బారిన పడినట్లయితే, వారికి లక్షణాలు ప్రారంభమైనప్పటి నుండి లేదా వారు పాజిటివ్‌గా నిర్ధారించబడినప్పటి నుండి 3 నెలల వరకు వారి తర్వాతి డోస్ వ్యాక్సిన్ వాయిదా వేయబడవచ్చు. మీ చిన్నారి విషయంలో ఉత్తమమైన నిర్ణయం తీసుకునేందుకు మీ సంరక్షణ ప్రదాతతో మాట్లాడండి.

**English: Should my child get a COVID vaccine if they've already had COVID?**

- Yes. Prior infection does not protect as well against getting infected again, especially with the newer virus variants like Omicron.
- Getting vaccinated provides a boost in protection without the risk that comes with infection.
- If your child was infected with COVID, their next vaccine dose can be delayed 3 months from when symptoms started or when they tested positive. Talk to your care provider to make the best decision for your child.